విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 04 అక్టోబరు 2025 | 8 పేజీలు

వైసీపీలో పశ్చిమ నేతలకు

కీలక బాధ్యతలు

- పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా జంకె, మదాసు
- స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వెన్నా, ఉడుములతో పాటు మరో ముగ్గురికి అవకాశం

విశాలాంధ్ర-మార్కాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులను ప్రకటించింది. ఆయా కౌన్సిల్ విభాగాల్లో పశ్చిమ ప్రకాశంలోని ఆ పార్టీ ముఖ్య నాయకులకు కీలక బాధ్యతలు లభించాయి. పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఇన్చార్జిగా ఉన్న జంకె వెంకటరెడ్డి, కొండపి నియోజకవర్గం పార్టీ మాజీ ఇన్చార్జి మదాసు వెంకయ్యలకు అవకాశం లభించింది అలాగే స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పార్టీ రాష్ట్ర మాజీ సెక్రెటరీ, ఏపీ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, కనిగిరి నియోజక వర్గానికి చెందిన ఏపి రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గా పని చేసిన చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, సింగరాయ కొండకు చెందిన డాక్టర్ బత్తుల అశోక్ రెడ్డి, ఆ పార్టీ రైతు విభాగం నాయకులు ఉడుముల కోటిరెడ్డిలుగా నియమితులయ్యారు. అయితే వీరిలో మదాసు వెంకయ్య, డాక్టర్ బత్తుల అశోక్ రెడ్డిలు మినహా మిగతా అయిదుగురు పశ్చిమ ప్రకాశంకు చెందిన వారు కావడం విశేషం. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా జంకె వెంకట రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన వెన్నా హనుమారెడ్డి లు మాట్లాడుతూ పార్టీలో నిర్మాణ పరంగా అత్యంత కీలకమైన ఎగ్జిక్యూటివ్ లో తమకు అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు పరచేందుకు శాయుశక్తుల కృషి చేస్తామని వారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు తీసుకెళ్తామని వారు అన్నారు. 16 మాసాల ఎన్‌డిఏ కూటమి పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసుగెత్తి పోయారని ఆ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు జంకె వెంకటరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి లు ధీమా వ్యక్తం చేశారు.

కొసమెరుపు :

వైసిపి పార్టీ నియమించిన సెంట్రల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఒక్క మదాసు వెంకయ్య (ఎస్ సి)మినహా మిగిలిన వారందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం నుండి ఒకే సామాజిక వర్గం నుండే గాకుండా ఇతర సామాజిక వర్గాలకు కూడా పార్టీ కౌన్సిల్‌లో తగు అవకాశం కల్పించివుంటే బాగుండేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

డ్రోన్ కెమెరాలతో నిఘా

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు విస్తృతమైన చర్యలు చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాల ద్వారా సముద్రతీర పర్యాటక ప్రదేశాల్లో, శివారు ప్రాంతాలలో శుక్రవారం నిఘా ఏర్పాటు చేశారు. ప్రత్యేకించి నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో, సముద్ర తీర ప్రాంతాలలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా పోలీసులు ఆ ప్రాంతాలలో డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. నేరాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా నిర్వహిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గంజాయి వినియోగం ఇతర

మిగతా 2 లో ...

సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

8లో..

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ట్రాక్టర్ ర్యాలీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బేస్తవారిపేటలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీఎస్టీ తగ్గింపు వల్ల రైతాంగానికి కలిగే లాభాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం ఏఎంసీ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, ఎంపీడీఓ ఏవీ రంగనాయకులు, మండల వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫిక్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వీపిఏ లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : బాపట్ల ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానా తన సిబ్బందితో శుక్రవారం తెల్లవారు జామున పట్టుకొన్నారు. సుమారు 700 రేషన్ బియ్యం లారీలో వెళ తుండగా, సమాచారం అందుకున్న ఎస్సై నాగులుప్పలపాడు చెక్ పోస్ట్ వద్ద లారీ ఆపి పట్టుకున్నారు. లారీని, నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం పౌర సరఫరా అధికారులకు సమాచారం అందించారు. బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

6న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఈనెల 6న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు. హనుమారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం నాగులుప్పలపాడు, మద్దిపాడు,మండలంలోని నాగులుప్పల పాడు, పోతవరం, కొత్తకోట, హనుమాపురం, సీతారాంపురం, బసవన్నపాలెం, చేకూరిపాడు, పర్యటించి గ్రామాల్లో రైతులతో మాట్లాడి ఈనెల 6వ తేదీ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రైతులకు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ రైతు సంఘ నాయకులు చెరుకూరి వాసు, పోకూరి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు సంఘ సంతనూతలపాడు కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు , ఏపీ రైతు సంఘ జిల్లా కమిటీ నెంబర్ టీ.వీ శేషయ్య, పావులూరు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో నిఘా

(మొదటిపేజీ తరువాయి)

నేరాలకు చెక్ పెడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని బహిరంగ ప్రదేశాలు,నిర్మానుష్య ప్రాంతాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు, తోటలు, జాతీయ రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రదేశాలలో,పర్యాటకులు అత్యధికంగా వచ్చే సూర్యలంక, రామాపురం, వాడరేవు తదితర సముద్ర తీర ప్రాంతాలలో జిల్లా పోలీస్ అధికారులు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారన్నారు.అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే ప్రధాన లక్ష్యంగా నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. అంతేకాకుండా సముద్ర తీరాలలో అహ్లాదకరంగా గడిపే యాత్రికుల భద్రత,రక్షణ కొరకు డ్రోన్లను వినియోగిస్తు న్నామన్నారు.గతంలో వాడరేవు,సూర్యలంక సముద్రతీరాలలో ప్రమాదాలకు గురైన యాత్రికులను డ్రోన్ల ద్వారా గుర్తించి రక్షించడం జరిగిందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నేరాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రజలు తమ వంతు సహకారం అందిస్తేనే నేరాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

శనగకు రూ.10 వేలు గిట్టుబాటు ధర కల్పించి

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- లేదంటే క్వింటాకు రూ.3 వేలు బోనస్ ప్రకటించాలి
- 6న ధర్నా విజయవంతం చేయాలి
- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్

విశాలాంధ్ర -ఒంగోలు : శనగ పంటకు క్వింటాకు రూ. 10వేల గిట్టుబాటు ధర ప్రభుత్వం ప్రకటించి కొనుగోలు చేయాలని, లేదా క్వింటాకు రూ.3 వేలు బోనస్ ఇవ్వాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 6వ తేదీన శనగ పంటను రూ. 10 వేలు వంతున ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద నిర్వహించి ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి ఒంగోలు మండలంలోని కరవది, ఉలిచి, చేజర్ల, పొనకాయ పాలెం గ్రామాలలోని రైతాంగాన్ని కలిశారు. ఈ సందర్భంగా కేవీవి ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సెనగ పంటకు గిట్టుబాటు ధరలు రాక పండిన పంట కోల్డ్ స్టోరేజీ లలోనే నిల్వ ఉందన్నారు. గతేడాది ఒకసారి రూ. 10 వేలు వరకు ధరలు కలిగిన కొనుగోలు మాత్రం నామమాత్రంగానే జరిగాయన్నాడు. కౌలు, పెట్టుబడి ఖర్చులు పెరిగాయి అన్నారు. తెగుళ్ల వలన పంట దిగుబడిన పూర్తిగా తగ్గిపోయాయి అన్నారు. క్వింటా శనగలు రూ. 10000 కు అమ్ముకుంటేనే గాని గిట్టుపాటి గాని పరిస్థితి నెలకొందన్నారు. దేశ ప్రజల అవసరాలకు సరిపడా పంటలు పండనప్పుడు ఇతర దేశాల నుండి సరుకులు దిగుమతి చేసుకోవడం, దేశంలో అధిక ఉత్పత్తి జరిగినప్పుడు ఇతర దేశాలకు సరుకు ఎగుమతి చేసి పండించిన రైతులను, వినియోగదారులను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెనగ పండించిన రైతులను ఆదుకునే చర్యలు చేపట్టకపోగా, ఇతర దేశాల నుండి దిగుమతాయే సరుకుపై అధిక దిగుబడి సుంకం 30శాతం ఎత్తివేసారన్నారు. దీనివల్ల ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాల నుండి సెనగలు ఇబ్బడి ముబ్బడిగా దిగుమతి అవుతున్నాయి అన్నారు. ఫలితంగా దేశీయ శనగలు కొనే నాధుడే లేకుండా పోయి ధరలు పూర్తిగా పడిపోయాయి అన్నారు. ఇతర పంట పండించాలన్న ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. పత్తి దిగుమతులపై 11శాతం, పామాయిల్ దిగుమతులపై 24 శాతం శు ంకాలను ఎత్తివేశారన్నారు. ధాన్యం అతి తక్కువ ధరలకు కొని, ధాన్యం రైతులను ముంచారన్నారు. బల్లి పొగాకు పండించాలని ప్రోత్సహించిన ప్రైవేటు కంపెనీలు రైతులను నట్టేట ముంచాయన్నారు. పండించిన పొగాకు మొత్తం కొనుగోలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోలేదన్నారు. వర్జీనియా పొగాకు రైతులు లో గ్రేట్ పొగాకు అమ్ముడు పోక నష్టాలకు గురి అయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు. ఆశ్చర్యకరమైన పరిస్థితి ఏంటంటే ఏ పంట పండించాలో దిక్కుతోచని అయోమయం స్థితిలో రైతాంగాన్ని ప్రభుత్వం నెట్టివేసిందన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే రైతాంగం అంతా ఐక్యంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం పరిస్థితి నెలకొంది అన్నారు. శనగకు రూ. నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. క్వింటాకు రూ. 3 వేలు బోనస్ ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల ఆరవ తేదీన కలెక్టరేట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో సెనగ రైతులు విరుగ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జీఎస్టీ తగ్గింపుపై అన్ని వర్గాల నుంచి హర్షాతిరేకాలు

20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జీఎస్టీ రేట్లు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నట్లు 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ చెప్పారు. నూతన జీఎస్టి స్లాబులను అమలు చేస్తున్న తీరును పరిశీలించేందుకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావుతో కలిసి నగరంలోని డి మార్ట్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కీర్తి మెడికల్ షాపును, అనంతరం బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాల విక్రయశాలను, త్రోవగుంటలోని మహీంద్ర ట్రాక్టర్ల షాపును ఆయన సందర్శించి జీఎస్టీ తగ్గించడం వలన కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తగ్గింపు ధరలను అమలు చేస్తున్నట్లుగా ఆయా షాపులలో పెట్టిన ఫ్లెక్సీలను, చార్టులను వారు పరిశీలించారు. వారి వెంట వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ సత్య ప్రకాష్, ఇతర అధికారులు ఉన్నారు.

మాకు కాల్స్ పెరిగాయి

- నరసింహారావు, టెరిటరీ మేనేజర్

వివిధ మోడల్స్ ట్రాక్టర్ల వివరాల కోసం గతంలో రోజుకు 20 - 30 ఫోన్ కాల్స్ వచ్చేవి. జీఎస్టీ తగ్గిన తర్వాత 60 వరకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కేవలం ట్రాక్టర్ల పైనే కాకుండా వివిధ పరికరాల పైనా జీఎస్టీ తగ్గడంతో ఆ ప్రయోజనాలను రైతులకు అందిస్తున్నాము. తమకు కలుగుతున్న ఆర్థిక ప్రయోజనంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్లు కొనుగోలు చేసిన ఇద్దరికీ దినకర్ వాటిని అందించి అభినందించారు.

రూ.50వేల ప్రయోజనం

- సుబ్బారెడ్డి, గాదెపాలెం, కొత్తపట్నం మండలం

మహేంద్ర 275 మోడల్ ట్రాక్టర్ తీసుకున్నాను. గతంలో ఈ మోడల్ ధర ఆరు లక్షల ఉండేది. ఇప్పుడు 5 లక్షల 60 వేలకు తగ్గింది. నాకు మిగిలిన ఈ డబ్బులను ఇతర పనిముట్లు కొనుగోలు చేసేలా అవకాశం వచ్చింది. ఈ విధమైన ఆర్థిక ప్రయోజనం కల్పించిన ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు.

రూ.50 వేలకు పైగా ప్రయోజనం - సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, వాలిచర్ల, హనుమంతునిపాడు మండలం :-

మహీంద్రా 475 యువ టెక్ మోడల్ తీసుకున్నాను. గతంలో ఈ మోడల్ ధర 7 లక్షల 80 వేల వరకు ఉంది. జీఎస్టీ తగ్గటం వలన ఈ ధర కూడా 50వేలకు పైగా తగ్గింది. ఈ విధంగా తగ్గిన డబ్బులను రోటవేటర్ కొనుగోలు చేసేందుకు ఉపయోగించుకున్నాను. ఈ విధంగా జీఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

సమాజానికి మార్గ దర్శకులు ఉపాధ్యాయులు

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : సమాజానికి మార్గ దర్శకులుగా ఉపాధ్యాయులు ఉండాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాపట్ల ఫార్మసీ కాలేజీలో డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు 8 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు తరాల పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులుగా ప్రయాణం ప్రారంభించిన మీరు ముందు శిక్షణ తీసుకొని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన చెప్పారు. సమాజంలో మార్పును ఉపాధ్యాయులు మాత్రం తీసుకుని రాగలరని ఉపాధ్యాయులు బ్రహ్మ వంటి వారిని ఆయన సందర్భంగా చెప్పారు.తాను చిన్నప్పుడు చదువుకున్న ఉపాధ్యాయులను ఇప్పటికే నేను మర్చిపోలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిల్లలు గురువు స్థానాన్ని ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన చెప్పారు.నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు మిమ్ములను తీర్చిదిద్దుకుని పవిత్రంగా ఉద్యోగం చేయాలని అనిఆయన చెప్పారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.బాపట్ల జిల్లాకు డీఎస్సీ ద్వారా 485 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాబడ్డారని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయులను నియమించడానికి శ్రద్ధ తీసుకున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

రొంపేరు కాల్వ సమస్యపై కలెక్టర్ సమీక్ష

- పది రోజుల్లో నివేదిక సమర్పించాలి
- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - చీరాల : రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద ఏర్పడిన సమస్యపై కమిటీలోని సభ్యులైన అధికారులు పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సమస్యపై మత్స్యకారులు,అధికారులతో చీరాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. కాల్వ జల సంధి వద్ద ఏర్పడిన సమస్యను పారదర్శకంగా పరిష్కరించుకుందామని కలెక్టర్ చెప్పారు.ప్రాణ,ఆస్తి నష్టం జరిగే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఆర్డీవోలు,మత్స్య శాఖ అధికారులు, పర్యావరణ నియంత్రణ బోర్డు అధికారులు,పోలీస్ అధికారులు సమన్వయంతో వివాదాస్పద ప్రాంతాన్ని పరిశీలించాలని సూచించారు. అత్యవసరమైన వాటిపై తక్షణమే అధికారులు స్పందించాలన్నారు.మత్స్యకారులకు ప్రాణ,ఆస్తి నష్టం సంభవించే పరిస్థితులుంటే అడ్డుగా ఉన్నవి తక్షణమే తొలగించాలన్నారు.ధర్నాలు,ఆందోళన కార్యక్రమాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.మీ సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పుడైనా,కలెక్టరేట్‌కు రావచ్చని,నేరుగా కలెక్టర్‌ను సంప్రదించవచ్చన్నారు.మత్స్యకారుల సమస్యలను సావధానంగా విన్నారు.1972 సంవత్సరంలో కాల్వ నిర్మాణంపై శాటిలైట్ ఛాయా చిత్రాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.కమిటీలోని అధికారులు ఇచ్చే నివేదికలో 1980,1990,2000 సంవత్సరం నాటి శాటిలైట్ ఛాయాచిత్రాలను పొందుపరచాలన్నారు. కమిటీలోని అధికారులు ముందస్తుగా మత్స్యకార గ్రామ పెద్దలకు నోటీసులు జారీ చేయాలన్నారు.నిబంధనల ప్రకారం ఇచ్చిన నోటీసులు,సంబంధిత దస్త్రాలను పరిశీలించిన తదుపరి ప్రాథమిక విచారణ నివేదికను అందజేయాలన్నారు.ఎలా చేస్తే తాత్కాలిక పద్ధతిలో సమస్యను పరిష్కరించగలం,శాశ్వతంగా పరిష్కరించడానికి అవకాశాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు.క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తదుపరి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు.జల సంధి వివాదాస్పద పరిస్థితిపై మత్స్యకారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ వద్ద కాల్వ వంపుగా ఉంటేనే మత్స్యకారులకు మేలు జరుగుతుందని పెద్దబెరప గ్రామ సర్పంచ్ రమణ,కమిటీ సభ్యులైన కనకరాజు,బాబ్జి, నారాయణరావు,కాంతారావు,డేవిడ్‌లు కలెక్టర్‌కు వివరించారు.1972 సంవత్సరం నుంచి 10 గ్రామాల మత్స్యకారులు ఆ కాల్వపై ఆధారపడి సముద్రంలో వేట సాగిస్తున్నామని చెప్పారు.కాల్వను అభివృద్ధి చేస్తామంటూ మామిడయ్య అనే వ్యక్తి మత్స్యకారులను మోసగించారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

గణితం, సైన్స్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో స్థానిక మండల విద్య వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ శుక్రవారం మండలంలో ఉన్న ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు గణితం మరియు సైన్స్ కిట్లు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం పది పాఠశాలలకు గణితం మరియు సైన్స్ కిట్లు వచ్చాయని మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ తెలియజేశారు. విద్యార్థి విద్యార్థులు సైన్స్ మరి గణిత శాస్త్రంలో ఉత్తీర్ణ సాధించడంలో ముందుండాలని తెలిపారు, కూటమి ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆఫీస్ సిబ్బంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీతో రైతన్నలకు మేలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : సూపర్ జీఎస్టీ తో ప్రతి రైతులకు ఎంతో ఉపయోగాలుంటాయని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని రైతు సేవ కేంద్రం ఆవరణలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ అధికారి మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వ్యవసాయ, వ్యవసాయ పరికరాలు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్ల, మీద జీఎస్టీ రేట్లు తగ్గడం వలన రైతన్నలకు ఎంతో మేలు చేకూరుతుందని సస్యరక్షణ పరికరాలు, బ్యాటరీలు, స్ప్రేయర్లు,, భూములు, హాండ్ స్ప్రేయర్లు అంతర్ సేద్య పరికరాలు, బ్రష్ కట్టర్లు, మీద ఐదు శాతం జీఎస్టీ తగ్గుతుందని తగ్గిన జీఎస్టీ వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదారికట్ల పశువైద్యాధికారి కృష్ణమోహన్ ఈవోపీఆర్ శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ

విశాలాంధ్ర-పిసీపల్లి : రైతులు ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలకు ఈ పంట తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి రంగాకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చునని అన్నారు. రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాఫ్ నమోదు చేసుకున్నట్లయితే దానికి అనుసంధానంగా అన్ని రకాల పథకాలు పొందినందుకు అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా దసరా పారువేట ఉత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : శ్రీ హరి హర క్షేత్రంలో 11 రోజులు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు ఆఖరి రోజు శమీ వృక్ష పూజ, కుంకుమ పూజలు,మొదలైన కార్యక్రమాలు నిర్వహించిన శిద్దా రాఘవరావు దంపతులు, పాండురంగారావు దంపతులు, మన్యం పణీకుమార్ దంపతులు, శిద్దా రాఘవరావు శిద్దా పాండురంగారావు దంపతుల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు హరిహర క్షేత్రంలో కన్నుల పండగగా జరిగాయి. గురువారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి రూపంలో దర్శనం ఇచ్చారు. మొదట అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా సాయిబాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా కాశీ దంపతులు లకు వేద ఆశీర్వచనాలు అందుకని వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కొనకనమిట్ల ఎస్సైగా శ్రీకాంత్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శ్రీకాంత్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలు డిటిఎఫ్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన ప్రభాకర్ రెడ్డి ఒంగోల్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సిబ్బంది సహకారంతో తమ వంతు కృషి చేస్తామన్నారు.

'పది' విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గుమ్మల స్నేహ 2024 25 విద్యా సంవత్సరం పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించింది. ఆ విద్యార్థిని ప్రోత్సహిస్తూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ప్రతినిధి గొర్ల వీరబాబు పదివేల రూపాయలు, అలాగే మన ఊరు మన కంబాలదిన్నె ట్రస్ట్ పూర్వ విద్యార్థులు మరో పదివేల రూపాయలును శుక్రవారం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వై శ్రీనివాసులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ మాల కొండయ్య చేతుల మీదుగా గుమ్మల స్నేహకు అందజేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్బీ, డి.టి.ఆర్బీ, పరిపాలన విభాగంలోని ఎ,బి,సి సెక్షన్లు, అడిషనల్ ఎస్పీల కార్యాలయాలు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టమ్ రూమ్, సర్వీస్ బుక్ రూమ్, ఇన్‌వార్డ్/అవుట్‌వార్డ్, రికార్డ్ రూమ్లను పరిశీలించారు. ప్రతి విభాగంలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారుల నుంచి సమాచారం తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ విధులను గురించి విచారించారు. వారు చేపడుతున్న పనితీరును సమీక్షించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు తెలియచేసారు. ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని, రికార్డులను క్రమబద్ధంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పలు కమిషన్ల నుండి అందే పిర్యాదులను తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో సమాధానాలు పంపాలని ఎస్పీ ఆదేశించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా నిర్వహించాలని, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ విధులను బాధ్యతతో నిర్వహించాలి, పనులను వాయిదా వేయడం లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. జిల్లా ఎస్పీ డిపిఓ రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, ఆర్ఐ సీతారామరెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

జీఎస్టీ.2.0తో ప్రతి కుటుంబానికి మేలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : జీఎస్టీతో ప్రతి కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు, ఎంపీడీవో ఎస్.కె అబ్దుల్ రహీం అన్నారు. ముండ్లమూరులో శుక్రవారం సాయంత్రం జీఎస్టీ సంస్కరణలపై ట్రాక్టర్లు, రైతులతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నుండి తాళ్లూరు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకణాల వెంకటరావు, సుంకర రాఘవరెడ్డి పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

పీఏసీఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు

విశాలాంధ్ర-పిసీపల్లి : రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని పిఎసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం పీసీపల్లి ప్రాథమిక వ్యవసాయ పరిమితి సంఘం కార్యాలయంలో చైర్మన్ ఈశ్వరరావు రైతులతో సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పరిమితి సంఘం ద్వారా రైతులకు రుణాలను అందించడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సొసైటీ బ్యాంకు ద్వారా రైతులకు అందించే సేవలను వివరించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మేలు చేకూర్చే విధంగా ముందుకు వెళతామని ఆకాంక్షించారు అనంతరం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ పరికరాల మీద జీఎస్టీ తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పీసీపల్లి రైతు సేవ కేంద్రం నుంచి ఎన్టీఆర్ సెంటర్ మీదుగా బ్యాంక్ సెంటర్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో జీవీ కృష్ణారావు మండల వ్యవసాయ అధికారి రంగా కృష్ణ పీఏసీఎస్ డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

గ్రానైట్ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయండి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి గ్రానైట్ అక్రమ తవ్వకాలు అడ్డుకట్ట వేసి, కారుమంచి కాలువను పునర్ నిర్మించిరైతులకు మేలు చేయాలని ప్రకాశం జిల్లా దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, దిశా కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాస్ రెడ్డి దృష్టికి చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు సమస్యను తీసుకెళ్లారు. అక్రమ తవ్వకాల కారణంగా సుమారు 18 గ్రామాలకు తాగునీరు 20వేల ఎకరాలకు సాగునీరు అందించే కారుమంచి కాలువ వారిలో పడిపోయి రైతులు రైతు కూలీల జీవనోపాధికి ఆటకం కలిగిందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు ప్రకాశం జిల్లా దిశా కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. సమావేశంలో జెడ్పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ కారు ముంచి కాలువ ఆనుకొని ఉన్న మెదుకునికి గ్రానైట్ క్వారీ వారి పరిధిని మించి ఇరిగేషన్ పరిధిలో ఉన్న కాలవ భూమిని అక్రమ తవ్వకం కారణంగా చీమకుర్తి పట్టణ దక్షిణం గ్రామాలు రైతులు రైతు కూలీలు సాగు త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులు గురై చివరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేయవలసి వచ్చిందని అన్నారు. డి.ఎం. ఎఫ్, గ్రాంట్ల నుండి 2 కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరైనప్పటికీ టెండర్ పిలవకుండా ఉండటంలో ఆంతర్య ఏమిటని,లైనింగ్ మార్పి ఉన్న ప్రాంతానికి దూరంగా లైనింగ్ వేయాలనే ఉద్దేశంతో అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు రైతులు ద్వారా తమ దృష్టికి వచ్చిందని,రెండో విధానంలో పైపులైను ద్వారా కారుమంచి కాలువను పునరుద్ధరించాలని ఆలోచన కూడా చేస్తున్నారని, ఇది రైతులకు ప్రయోజనకరం కాదని అన్నారు. ఏదైనా రైతులకు, రైతు కూలీలకు నష్టం వాటిల్లే నిర్ణయం ప్రభుత్వమైన, అధికారులైనా,తీసుకుంటే సహించేది లేదని,రాజకీయ పార్టీలకు అతీతంగా ఉమ్మడి కార్యాచరణతో క్షేత్రస్థాయి నుండి ఉద్యమం చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ అంశాలపై విచారణ చేయిస్తామని కలెక్టర్ దిశా యాప్ చైర్మన్ మాగుంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారని, జెడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు.

పల్లె సీమలో ప్రగతి పరుగులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పల్లెల్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 14 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి పాలన పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, కొర్రపాటి శ్రీనివాసరావు, కొర్రపాటి బుచ్చిబాబు, శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : స్థానిక మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లా బాలిరెడ్డి, జిల్లా కార్యదర్శి పి.వెంకట రాజు, వైస్ చైర్మన్ పూనూరు గురువారెడ్డి, మాజీ సుబేదార్ నరెడ్ల కొండారెడ్డి, పాండు రంగయ్య, షేక్ వలి, ఎం.శ్రీనివాసులు, సింగంశెట్టి నారాయణ, సాల్వా వెంకటేశ్వర్లు, గుద్దేటి బాల గురువయ్య, మౌలాలి పాల్గొన్నారు.

అమల్లో పోలీస్-30 యాక్ట్

డీఎస్పీ డాక్టర్ నాగరాజు

విశాలాంధ్ర-మార్కాపురం : విజయదశమి నవరాత్రుల సందర్భంగా మార్కాపురం సబ్ డివిజన్ ప్రాంతంలో సెక్షన్ 30 అమలులో ఉందని డిఎస్పీ డాక్టర్ యు. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెక్షన్ 30 అమలులో ఉన్నందున సభలకు,సమావేశాలకు, ర్యాలీ, ప్రదర్శనలకు అనుమతి లేదని ఆయన అన్నారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినా లేక ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘినా అటువంటి వారిపై పోలీసు శాఖ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ డాక్టర్ నాగరాజు హెచ్చరించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ధైర్యం

విశాలాంధ్ర-మార్కాపురం : షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తులకు, పేదలకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమని డిఎస్పీ డాక్టర్ యు. నాగరాజు అన్నారు. సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో మొదటి గురువారం ఆలయంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని డిఎస్పి యు.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక స్థైర్యాన్ని ,ధైర్యాన్ని పొందాలంటే అది ఒక్క ఆధ్యాత్మిక చింతన ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పి నాగరాజును ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పేరం వెంకట సత్యనారాయణ, గోపాలుని హరిహరావు, గోపిశెట్టి కొండయ్యల తో పాటు కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ సెక్రటరీ గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని డిఎస్పి డాక్టర్ నాగరాజు కమిటీని ప్రశంసించారు. తొలుత డిఎస్పీ డాక్టర్ నాగరాజు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 56 కౌన్సిల్ లో తీసుకున్న నిర్ణయం ప్రకారం కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 వ తేదీ నుండి అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం తర్వాత ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి, కరపత్రాలను ప్రజలకు, రైతులకు పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.ప్రదీప్ పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దేశ స్వాతంత్రం, సత్యాగ్రహమే ఆయుధంగా శాంతియుత మార్గంలో స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహానుభావుల త్యాగాలు మరువలేనివని ప్రధానోపాధ్యాయురాలు ఎల్.మాధవి లత అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రమును అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని జరుపుకోవడం గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో కె ఎస్ ఆర్ కోటేశ్వరరావు, ఎస్ శరత్ బాబు, కె.శ్రీనివాసరావు, ఎస్.కె మస్తాన్ వలి, కే.ఏడుకొండలు, కే.శ్రీను, బి.సురేంద్రబాబు, టి బాల సుబ్బయ్య, ఎల్ లక్ష్మీ రాజ్యం, బివిఆర్ కళ్యాణి, కే ప్రణతి, టీవీ ప్రభావతి, జి కొండమ్మ పాల్గొన్నారు.

చనిపోయిన వారి ఓట్లను తొలగించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : బిఎల్వోలు మ్యాచింగ్ ఓట్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం 2002లో ఉన్న ఓట్ల జాబితాలో ఎంతమంది ఉన్నారు. 2025 ఓట్ల జాబితాలో ఎంతమంది ఉన్నారో గుర్తించాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ, 18 నుండి 19 ఏళ్ల వయసు గల యువతకు ఓటు నమోదు వంటిఅంశాలు, రెండు ఓట్లు ఉన్నవారు ఒకటి రద్దు చేసుకోవాలని, నివాసం ఉన్నచోట మాత్రమే ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు

ఘనంగా ముగిసిన దసరా నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గత నెల 22వ తేదీ నుండి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 2వ తేదీ గురువారం ముగిసాయి. పది రోజులు పాటు వివిధ అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి విశేష పూజలు అందుకున్నారు. పూజారి దుర్భాకుల నగేష్ శర్మ వేద మంత్రోచరణ లతో గణపతి పూజ, మండపారాధన, లక్ష్మీ గణపతి హొమం, చండీ హొమాలు నిర్వహించారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయం ప్రాంగణంలో భజనలు, కోలాటం కార్యక్రమాలు నిర్వహించారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు గ్రామంలో గత నెల 22వ తేదీ నుంచి జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం తో వేడుకగా ముగిశాయి. ఉత్సవాలు 10 రోజులు పాటు అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తులకు దర్శన మిర్చి విశేష పూజలు అందుకున్నారు. పండితులు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణలు చేసి వేదమంత్రాలు వల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కుకొని పూజలు చేశారు. పది రోజులు పాటు భజనలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రాత్రి అమ్మవారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి వారు పోసి దండాలు పెట్టి భక్తిని చాటుకున్నారు. ఈ గ్రామోత్సవంలో గొట్లగట్టు గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన పామూరు లోని సి.ఎస్. పురం రోడ్ శుక్రవారం నూతన బిజెపి కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శీను అధ్యక్షతన ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు కలిసి రిబ్బన్ కట్ చేసి కార్యాలయము ను ప్రారంభించడం జరిగినది. అనంతరం ఉమ్మడిశెట్టి శ్రీను జిల్లా నాయకులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సెగ్గం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నూతన కార్యాలయమును ప్రారంభించడం ఆనందదాయకమని. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని వారు కోరారు.

రోడ్లుపైన వర్షపు నీరు

❑ ఇబ్బందిపడుతున్న ప్రజలు
❑ పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని ముప్పవరం గ్రామం వద్ద జాతీయ రహదారి 16 సర్వీస్ రోడ్డుపై వర్షపు నీరు భారీగా నిల బడుతున్నాయి. దీనివలన రోడ్డు ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ముప్పవరం గ్రామం, పరిసర ప్రాంతాల నుండి వెళ్లడానికి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. మోకాళ్ళలోతు నీళ్లలో సర్వీస్ రోడ్డులో బడికి నడిచి అలాగే సైకిళ్లపై వెళ్లలేక జాతీయ రహదారి మెయిన్ రోడ్డుపై వెళుతూ అ రోడ్డుపై వేగంగా నడుస్తున్న లారీలు భారీ,వాహనాలతో భయపడుతూ బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బడికి వెళుతున్నార ని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై తాము భయపడుతూ ఆందోళనకు గురి అవుతున్నామని అంటున్నారు కాబట్టి నేషనల్ హైవే ఆథారిటీ వారు అలాగే ముప్పవరం గ్రామ పంచాయతీ వారు వెంటనే స్పందించి సర్వీస్ రోడ్డుపైన నిలిచిన వర్షపు నీటిని తొలగించి విద్యార్థులకు సర్వీస్ రోడ్డు ద్వారా క్షేమంగా బడికి వెళ్లే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నారు.అలాగే ఆ నీళ్లు తొలగించడంవలన అ ప్రక్కనే ఉన్న సాయిబాబా గుడికి వెళ్లే భక్తులకు పొలాలకు వెళ్లే కూలీలు రైతులకు కూడా ఇబ్బంది తొలగించినట్లు అవుతుందని ముప్పవరం గ్రామ టీడీపీ నాయకులు గరిమిడి జగన్ మోహనరావు,గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

జీఎస్టీ తగ్గింపుపై గ్రామ సభ

విశాలాంధ్ర - పర్చూరు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో పి.వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువులపై జీఎస్టీ తగ్గించ దంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యనారాయణ, సర్పంచ్ మల్లా అంజమ్మ,వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌రావు,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నేత అనగాని శివ ప్రసాద్ సూచనల మేరకు కారుమూరు గ్రామ పంచాయతీలో శుక్రవారం యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కారుమూరు పంచాయతీ సర్పంచ్ గుడి అంక సుబ్బారావు,వ్యవసాయ అధికారి మహేష్,సచివాలయం ఏవో వెంకటేశ్వరరావు,అగ్రికల్చర్ అసిస్టెంట్ యశస్విని,సిబ్బంది పాల్గొన్నారు.

కొండమూరులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని కొండమూరు,జనకవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి పాల్గొని పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశం అయినా అధునాతన పద్ధతులు ఉపయోగించి తక్కువ పెట్టు బడితో అధిక దిగుబడి సాధించడం గురించి వివరించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి పంటలు సాగు చేయడం వలన భూసారం పెరిగి రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చని,సమగ్ర ఎరువులు యజమాని పద్ధతిని ఉపయోగించడం వలన పంటలు దిగుబడులు పెరుగును అని వివరించారు. ఈ సమావేశాలు వ్యవసాయ సహాయకులు మస్తాన్ రావు,మస్తానయ్యా,రైతులు పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల నివారణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పంటలో ఉన్న ఎలుకలను సామూహికంగా రైతులు కలిసి నివారించినప్పుడే అవి అంతమవుతాయని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలుకలు వలన పంట తీవ్రంగా నష్టపోయి దిగుబడి తగ్గిపోతుందన్నారు. దీనికిగాను రైతులు సామూహికంగా ఒకసారే వీటి నిర్మూలన చేపట్టాలన్నారు. మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ బ్రోమోడయోలిన్ మందును నూక నూనెలో కలిపి ఎలుక బొరియలలో పెట్టినట్లయితే అవి మరణిస్తాయన్నారు. ఒక్కో రైతు ఎకరానికి 20 బొరియలలో పెట్టాల్సిందిగా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తూము ప్రేమ్ కుమార్,బిడి రామకృష్ణ,కె.ప్రియాంక,గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్వచ్ఛ పాఠశాలగా
కావూరు ప్రభుత్వ పాఠశాల ఎంపిక

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే స్వచ్ఛ పాఠశాల అవార్డుకు కావూరు ప్రభుత్వ పాఠశాల ఎంపికైందని మండల విద్యాశాఖ అధికారి పులి లాజర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ అవార్డు ఎంపికకు కృషిచేసిన జిల్లా అధికారులకు,రాష్ట్ర స్టాంప్స్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,జిల్లా పరిపాలనాధికారి వినోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు అందరికి వలనే ఇది సాధ్యమైందన్నారు.

చేనేతపై తగ్గిన జీఎస్టీ

విశాలాంధ్ర - రేపల్లె : పేద మధ్యతరగతి వర్గాలకు చేనేత, జౌళి రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ అందించిందని విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ బోర్డు కమిటీ సభ్యులు జీవీ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇసుకపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై నేత కార్మికులు,ప్రజాప్రతినిధులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేద మధ్యతరగతి వర్గాలకు చేనేత జౌళి రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ గిఫ్ట్ అన్నారు. డబ్బులు ఇంజన్ సర్కార్ ఏపీలో డబుల్ బెనిఫిట్స్‌పై చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. చేనేత రంగానికి ఎంతో మేలు చేకూర్చిందని దీనివలన చేనేత వస్త్రాల కొనుగోలు బాగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్, దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు జీవీ నాగేశ్వరావు, ప్రశాంత్ అంజనాదేవి,స్వతంత్ర తేజ్, అడిగోపుల వీరశంకర్,17వ వార్డు వైసీపీ కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, ఇసు కపల్లి చేనేత సొసైటీ మేనేజర్ కే. శోభన్ బాబు, కె.వెంకట నాంచారావు, రేపల్లె చేనేత సొసైటీ మేనేజర్ గొర్రె సాంబశివరావు, ఇసుకపల్లి కన్జ్యూమర్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ సహకార రైస్ మిల్ అధ్యక్షులు దీవి సీతారామయ్య, సాధు చంద్రశేఖర్,సొసైటీ నేత కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : దసరా పండగ వేళ సంతమాగులూరు మండలంలోని ఓ రెండు కుటుంబాల్లో తీరని విషాదం చోటుచేసుకుంది. ఏల్చూరుకు చెందిన నక్కా యోగయ్య తన భార్యతో పొలంలో నారుమడికి నీటి తడుపులు వేసేందుకు ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై గ్రామ శివారులో (అద్దంకి రోడ్డు) ఉన్న నాగమయ్య పుట్ట వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నార్కెట్ పల్లి వైపు వస్తున్న ఓ కారు,యోగయ్య వాహనాన్ని బలంగా ఢీకొనడంతో మోటార్ సైకిల్‌పై నుంచి భార్య భర్తలు ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో యోగయ్య మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె నరసరావుపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే మరో ఘటనలో అడవిపాలెనికి చెందిన సంతమాగులూరు మండల టీడీపీ అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు వెల్లలచెరువు కామేపల్లి మధ్య ప్రధాన రహదారిపై జరిగిన కారు, ట్రాక్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ రెండు సంఘటనలు కూడా దసరా ముందు రోజు (అక్టోబరు 1న) బుధవారం రాత్రి వేళ చోటు చేసుకున్నాయి. దీంతో ఆ రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకు న్నాయి.

- మంత్రి తనయుడి సంతాపం :

సంతమాగులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు భౌతికకాయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ బాబు,పీఏ శ్రీనివాస్ సందర్శించారు. వెంకట్రావు భౌతికకాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు కూటమి నేతలు సంతాపం తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం టీడీపీ ప్రజా గ్రీవెన్స్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె టీడీపీ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రజల వద్ద నుండి వివిధ సమస్యలపై పలు అర్జీలు స్వీకరించారు. వాటిని మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సంచాలకులు మోర్ల సుబ్బారావు,పట్టణ టీడీపీ అధ్యక్షులు మేక రామకృష్ణ,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు బొర్రా సూర్యరాజు,17వ వార్డు ఇన్‌ఛార్జి తాడిపత్రి మల్లికార్జున రావు,వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం,రేపల్లె పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు సుబ్రమణ్యం,పొనుగుపాటి పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం

విశాలాంధ్ర - అద్దంకి : ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాలో నల్ల బర్లీ పొగాకు సాగు నిషేధించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం మండలంలోని మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని,ప్రభుత్వం ఒక సంవత్సరం పాటు నిషేధించిందని తెలిపారు. ఈ పంట నమోదు ఈ నెల 25 వరకు పొడిగించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మూడో విడత రీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలోని స్వర్ణ గ్రామంలో మూడో విడత రీ సర్వే శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ రీ సర్వే ప్రక్రియ సుమారు రెండు నెలల పాటు కొనసా గుతుందని ఆయన తెలిపారు. వీఆర్‌ఏలు సర్వే నంబర్ ఆధారంగా వాట్సాప్ ద్వారా సంబంధిత అభ్యర్థికి సమాచారం పంపించి భూమి కొలతలు వేస్తారని వివరించారు. రీ సర్వేతో భూవివాదాలు తగ్గి,స్పష్టమైన సరిహద్దులు,నిజమైన యాజమాన్యం,స్థిరమైన భూ రికార్డులు అందుబాటు లోకి వస్తాయని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం,నగరం మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెరుకుపల్లి విద్యుత్ శాఖ డీఈఈ ఎన్.సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉల్లిపాలెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉల్లిపాలెం,సజ్జావారిపాలెం, మంత్రిపాలెం,కట్టవా, బుద్దం లంక,పమిడిమర్రు,కొలగనివారి పాలెం,ఏలేటిపాలెం, చిలకారు వారిపాలెం,బెల్లంవారిపాలెం,ధూళిపూడి,అద్దంకివారిపాలెం గ్రామాల్లో అలాగే అడవులదీవి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అడవులదీవి, చంద్రమౌళినగర్, పల్లిపాలెం, గుణ్ణంతిప్ప,కొత్తపాలెం, ముక్తేశ్వరపురం,కేశనవారిపాలెం, పరిశావారిపాలెం,జంపనవారిపాలెంల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

విజయసాయికి డిఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణానికి చెందిన నందిపాటి విజయసాయి తమిళనాడులోని నాగర్ కోయిల్ పట్టణంలోని అమృత విశ్వవిద్యాపీఠం ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ విత్ డేటా సైన్స్ గ్రూపు చదువుతూ పోలీస్ డిపార్ట్మెంట్‌కి ఉపయోగపడే విధంగా స్టాంప్ యడ్ త్రో క్రిసలాట జరుగునప్పుడు ఒక సాఫ్ట్వేర్ను స్థానిక డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావును కలిసి వివరించగా విద్యార్థి విజయసాయిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్వేర్కు సంబంధించి కొన్ని సూచనలు చేసారు విజయసాయితో పాటు సహచరులు జి.నందగోపాలకృష్ణతో కలిసి రూపొందించడం జరిగిందని విద్యార్థి విజయసాయి తెలిపారు.

ఆలయ కమిటీ నూతన కార్యవర్గ సభ్యుల ఎంపిక

విశాలాంధ్ర - చీరాల : సీతారాముల ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం అని నూతన ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం పరిధిలోని వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పాపాయిపాలెం రోడ్డులోని గోపాల్ నగర్‌లో వేంచేసి ఉన్న సీతారాముల ఆలయానికి సంబంధించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.నూతన ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గోపాల్ స్వామి,అధ్యక్షులుగా పిన్నిబోయిన శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులుగా వెలగాల శ్రీనివాసరావు,ట్రెజరర్‌గా కీర్తి సురేష్, సెక్రటరీగా దుబ్బాటి సతీష్,జాయింట్ సెక్రటరీగా కిరణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులుగా ఈర్ల కృష్ణ,ఎం.గోపి,టి.సాయి తదితరులు నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

నేడు అద్దంకికి అశోక్ కుమార్ రాక

విశాలాంధ్ర - సంతమాగులూరు : వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎన్నికైన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నట్టు వ్యక్తిగత ప్రతినిధి శుక్రవారం తెలిపారు.తొలుత అశోక్ కుమార్ ఉదయం 11గంటలకు పిడుగురాళ్ల నుంచి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి సంతమాగులూరు మండలం అద్దరోడ్డు జంక్షన్ వద్దకు చేరుకుంటారు.తర్వాత 12.15గంటలకు శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అక్కడి నుంచి అద్దంకి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్,శ్రీ పొట్టిశ్రీరాములు, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.మధ్యాహ్నం 2.15గంటలకు కూకట్ల కన్వెన్షన్ కళ్యాణ మండపంలో వైసీపీ నేతలు,కార్యకర్తలు,అభిమానులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ వేదికపై పార్టీ రాష్ట్ర,జిల్లా స్థాయి నేతలు మేరుగ నాగార్జున, వైవీ సుబ్బారెడ్డి,భద్రారెడ్డి,కోన రఘుపతి,కరణం బలరాం,నందిగం సురేష్,గాదె మధుసూదనరెడ్డి,ఎమ్మెల్సీ మాధవరావు అతిథులుగా హాజరుకానున్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛతహి మిషన్‌లో బాపట్ల జిల్లాకు అవార్డు

- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : స్వచ్ఛతహి మిషన్‌లో బాగంగా బాపట్ల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ఒక అవార్డు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరిలో స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రతి నెల మూడో శనివారం ఏదో ఒక థీమ్‌ను తీసుకొని స్వచ్ఛ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా బాపట్ల జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఒక అవార్డు రావడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయిలో వివిధ కేటగిరీల్లో 49 అవార్డులు కూడా రావడం జరిగిందని తెలిపారు.బాపట్ల జిల్లా కావూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్‌కు రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం జరిగిందన్నారు.ఈనెల 6వ తేదీన రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి అవార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు.మిగిలిన అవార్డులు జిల్లాస్థాయి అందజేయడం జరుగుతుంది తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆయుధ పూజ

విశాలాంధ్ర - బాపట్ల : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా ఏఆర్ కార్యాలయంలో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్ఛారణల నడుమ ఎస్పీని,వారి తల్లిదండ్రులను పండితులు ఘనంగా స్వాగతించారు.పోలీస్ శాఖ ఆనవాయితీగా ప్రతి ఏడాది నిర్వహించే ఆయుధ పూజను ఎస్పీ సంప్రదాయ దుస్తులు ధరించి,నిష్ఠతో,భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోని ఆయుధాలు,బీడీ టీమ్ పరికరాలు,ఇతర ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన వివిధ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎటువంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించాలంటూ ప్రార్ధిస్తూ పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో,జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు,వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం అనేది సంప్రదాయంగా వస్తోందని తెలిపారు.ప్రతి ఆయుధం తనదైన శక్తిని కలిగి ఉందన్నారు.విజయానికి చిహ్నమైన విజయదశమి పర్వదినం అందరికీ సుఖసంతోషాలు, అభివృద్ధి, విజయాలు అందించాలని ఆకాంక్షించారు.ఆయుధ పూజ అనేది పోలీస్,భద్రతా దళాలలో అత్యంత ప్రాముఖ్యమైనదన్నారు.పోలీస్ సిబ్బంది దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలన్నారు.జిల్లా పోలీస్ యంత్రాంగం విజయదశమి విశిష్టతను అన్వాయించుకొని,సమిష్టిగా కృషి చేసి శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగాలన్నారు.ప్రతి అధికారి,సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని,జిల్లా పోలీస్ యంత్రాంగానికి మంచి పేరు తీసుకువస్తూ,జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్ఠ మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారధి,సిసిఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్,ఎస్బి-2 ఇన్‌స్పెక్టర్ ఎం.రాంబాబు, బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబు,ఆర్ఐలు షేక్ మౌలుద్దీన్,టి. శ్రీకాంత్,సీసీ హరికృష్ణ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు ఆటోడ్రైవర్ల సేవ పథకం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - యద్దనపూడి : అర్హులైన ఆటో,మాక్స్ కాబ్,మోటార్ క్యాబ్ కలిగి,అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ప్రతి ఆటో డ్రైవర్, యజమానులకు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.

ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి అధికారులకు నాయకులకు 4వ తేదీన నిర్వహించే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమ విజయవంతానికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రజల అవసరాలకు కనుగుణంగా పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లకు చంద్రన్న అండగా నిలుస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లకు,కాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతి ష్టా త్మంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు.శనివారం పర్చూరు మండల కేంద్రంలో జరగబోయే కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మెంబర్లు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ వరికూటికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - చీరాల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా చీరాల పట్టణానికి చెందిన అమ్మ కంటి వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ వరికూటి అమృతపాణిని అధికారికంగా నియమించటం జరిగింది.డాక్టర్ అమృతపాణికి పదవి రావటం పట్ల పలువురు వైసీపీ నేతలు ఆయనకు అభినందలు తెలియజేశారు. ఈ క్రమంలో శుక్రవారం వేమూరు నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు డాక్టర్ అమృతపాణి స్వగృహానికి చేసుకుని వారిని ఆత్మీయంగా కలిసి పూల మాలలు వేసి దుశాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ కంటికి వెలుగులు చూపించే కంటి వైద్యునిగా మంచిపేరు తెచ్చుకుని,పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తూ వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని,ప్రజా సేవలో ముందుండే అమృతపాణికి వైసీపీ అధిష్టానం వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా పదవిని అలంకరించడం చాలా సంతోషం కలిగించిందని భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో పడమట శ్రీనివాస రావు,డాక్టర్ రామ్మోహన్ రావు,సయ్యద్ సిరాజుద్దీన్,బొల్లెద్దు ప్రతాప్,జల్లి జోషీకాంత్, దాసరి కిరణ్,సయ్యద్ నభి,జంగం వాసు,పెట్లా కిరణ్,ఒడుగు శ్రీనివాసరావు,యన్నం సురేష్, కుమ్మరి రవి,జంపాని రవి,సాంబశివరావు, జంగం ఉదయ భాస్కర్ తదితరులు డాక్టర్ అమృతపాణికి అభినందనలు తెలియజేశారు.

జిల్లాలో 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు లబ్ధి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న ఆటో,క్యాబ్ డ్రైవర్ల సేవ కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో 6 నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేల తో కలసి విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి స్థానిక జిల్లా కలెక్టర్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆటో,క్యాబ్ డ్రైవర్ సేవ, మున్సిపల్ సేవలు, ఎన్నికల క్లెయిమ్స్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వంటి అంశాలపై రవాణా శాఖ ,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారుల తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 6859 మంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందన్నారు.అన్ని నియోజకవర్గాల్లో రవాణా శాఖ మోటార్ ఇనిస్పెక్టర్లుఅందుబాటులో ఉండి, ఆటో డ్రైవర్లు తో ర్యాలీ కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని, నియోజలవర్గాలలో జరిగే కార్యక్రమాలకు ఆటో క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలను తీసుకు రావడం జరుగుతుందని డిటిసి జిల్లా కలెక్టర్ కు వివరించారు.

గోకుల షెడ్‌కు ఎమ్మెల్యే బీఎన్ శంకుస్థాపన

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గోకుల షెడ్‌కు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెంట డ్వామా పీడీ జోసెఫ్, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మరియు మండల నాయకులు,గ్రామ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే ఉపాధి పనులు గుర్తింపు

ఏపీవో శ్రీనివాస్ నాయక్

విశాలాంధ్ర-సిఎస్ పురం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి కూలీలకు కేటాయించే పనులను గ్రామస్తుల భాగస్వామ్యముతో ప్రణాళికను రూపొందించుటకు మండలంలోని పుల్లగూరపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఏపీవో శ్రీనివాస్ నాయక్ గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఉపాధి కూలీలు సూచించిన మేరకు గ్రామసభలో తీర్మానించి ఉపాధి పనులను గుర్తించి ప్రణాళికను రూపొందించి నివేదికను పై అధికారులకు పంపిస్తామని అన్నారు పంచాయతీలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ప్రణాళికను గ్రామ సభ ద్వారా పొలంలో మట్టి కోత నివారణ పనులు, నీటి నిల్వ కట్టడాల పనులు, రైతులకు ఉపయోగపడే తోటల పెంపకం పనులు, ఫారం ఫాండ్, ఇరిగేషన్ చెరువుల రిపేరు, పంట కాలువల పూడికతీత వంటి 243 రకాల పనులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు కూలీలకు వేసవిలో వ్యవసాయ పనులు ఉండవు ఈ నేపథ్యంలో కూలీలు పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళుతుంటారు వలసలు నివారించడానికి గ్రామస్తుల భాగస్వామ్యంతో పనులను గుర్తించి ప్రణాళికను రూపొందించి ఉపాధి పనుల కూలీలకు ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని తెలిపారు రాబోయే రోజుల్లో ఉపాధి పనికి వెళ్లాలంటే ప్రతి ఒక్కరూ ఈకేవైసీ నమోదు ప్రక్రియ

చేపించుకోవాలని, ఈకేవైసీ చేయించకుండా పనికి వెళితే హాజరు తీసుకోదని, ముఖ ఆధారిత హాజరు మాత్రమే తీసుకుంటుందని అన్నారు ఇప్పటికే గ్రామపంచాయతీలలో పనిచేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేస్తున్నారని, గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు, బయట ప్రాంతాల్లో పనులకు వలస వెళ్లిన వాళ్లు ప్రస్తుతం దసరా పండుగ కు గ్రామాలకు వచ్చిన కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వి ప్రతాప్ రెడ్డి తెలిపారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీ ద్వారా లబ్ది చేకూరుతుందని, ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ ప్రజలకు అవగాహన కల్పించా లని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేశారు అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి దుకాణదారులకు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి దుకాణదారులకు ప్రజలకు తగ్గింపు ధరల జీఎస్టీ కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాప్ రెడ్డి, జీఎస్టీ డివై ఏసి బాజీ రెడ్డి, మండల లెవెల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు వివోఏలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-దొనకొండ: మార్గ మధ్యంలో 108లోనే తల్లి పండంటి పాపకు జన్మనిచ్చిన సంఘటన గురువారం జరిగింది. సిబ్బంది తెలిపిన వివరాలు...మండలంలోని పడమట లక్ష్మీపురానికి చెందిన యం.మేరి ప్రసవ వేదనతో ఉండటంతో త్రిపురాంతకంకు చెందిన 108 వాహనంలో మార్కాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మార్గ మధ్యంలో ఆమెకు నొప్పులు అధికమవటంతో ఈఎంటీ ఆదినారాయణ, పైలట్ శ్రీను సమయ స్ఫూర్తితో ఆమెకు సుఖ ప్రసవం చేశారు. బిడ్డ, తల్లీ ఇద్దరూ క్షేమంగా ఉండటంతో మేరి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

వావ్ ఫొటోగ్రఫీ స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కనిగిరి రోడ్డులో వావ్ ఫోటోగ్రఫీ స్టూడియో ప్రారంభోత్సవంలో మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను ఆశీర్వదించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వావ్ మెమొరీస్ ఫోటోగ్రఫీ స్టూడియోను భారీ స్థాయిలో నూతన టెక్నాలజీతో పామూరు పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులు జమకాల నరేష్, దానం సురేంద్రలను అభినందించారు. కార్యక్రమంలో వైసిపి గ్రీవెన్స్ రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ ఖాదర్ బాషా, శ్రీరామ్ శ్రీనివాసులు, పాలేటి ప్రేమ్ కుమార్, నాగి రసూల్, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, జమకాల చిన్న ఓబులేష్, గుత్తి కొండయ్య, మార్గం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపు

విశాలాంధ్ర - కనిగిరి : వ్యవసాయ పరికరాల మీద జీఎస్టీని తగ్గించినందుకు ఎన్డీఏ ప్రభుత్వానికి రైతులు, వ్యవసాయ అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు సంబంధించి వ్యవసాయ పరికరాల మీద జీఎస్టీ తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం హనుమంతునిపాడు రైతు సేవా కేంద్రం వద్ద నుంచి మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు అభినందనలు తెలుపుతూ రైతు సోదరులు, వ్యవసాయ అధికారులు ట్రాక్టర్లతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి

నరసయ్య, సొసైటీ అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, ఏయంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి, దొడ్డి చింతల సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్యకత్తి, తిరుపాలు తాతపూడి, బుజ్జి, కూడలి దశరథ, సుమిత్ర, తిరుపతిరెడ్డి, బలసాని కోటయ్య, దుగ్గెంపూడి అంకిరెడ్డి, ముక్కు శ్రీనివాసులురెడ్డి, నాగూరు కోటయ్య, వెలానటి చిన్న కోటయ్య, కొండపురెడ్డి రమణారెడ్డి, మాసిపోగు ఎర్రయ్య, పెంచికల రామకృష్ణ, కావేటి సత్యం, కోళ్లమూడి శివ శంకర రెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

విశాలాంధ్ర-చీమకుర్తి : మన జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి గెలాక్సీ మరియు చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటగా మెయిన్ రోడ్ లోని డాక్టర్ జవహర్ హాస్పిటల్ దగ్గర నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ మరియు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి కళ్యాణ మండపంలో మహాత్మా గాంధీ సభ లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలవాది పార్థసారథి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలు ప్రపంచమంతా ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన జిల్లా అడ్వైజర్ చలువది బదరీ నారాయణ మహాత్మా గాంధీ జీవిత విశేషాలు వివరించారు. అనంతరం వాసవి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రభుత్వ విభాగాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసిన ఉద్యోగస్తులైన ఉత్తమ నర్స్, ఉత్తమ అంగన్వాడీ ,ఆయా ఉత్తమ ఆశ కార్యకర్త, ఉత్తమ పోస్ట్మాన్,ఉత్తమ కానిస్టేబుల్, ఉత్తమ స్వీపర్‌ను ఎంపిక చేసి వారిని సన్మానించి, నూతన వస్త్రాలను బహుకరించారు.

దొనకొండలో...

విశాలాంధ్ర- దొనకొండ: స్థానిక రైల్వే ఆవరణలో గల మహాత్మ గాంధీ విగ్రహానికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళ హనుమంతరావు, బచ్చు ఫలపతి రావు, ఏ.శంకరరావు, యం.సురేష్‌బాబు, ఎస్.మోహనరావు, జి.కుసుమ హరినాధరావు, ఏ.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్తూట్ మనీలిమిటెడ్‌లో చోరీ యత్నం

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు గ్రామంలో ముత్తూట్ మనీ లిమిటెడ్ చోరీయత్నం వెలుగులోకి వచ్చింది. వివరాలు లోనికి వెళ్తే అక్టోబర్ 1, 2 తేదీలు దసరా సెలవులు కావడంతో బ్రాంచ్ మూసి వేయడం జరిగింది. ఈ క్రమంలో కరెంటు సరఫరా నిలిచిపోవడంతో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. గుర్తు తెలియని దుండగులు శుక్రవారం కిటికీ అద్దాలు పగలగొట్టి మెస్ కట్ చేసినట్లు బ్రాంచ్ మేనేజర్ కే పోలురాజు తెలిపారు. బ్రాంచ్లో నగదు గాని బంగారం కానీ ఏమి పోలేదని తెలిపారు. ఒంగోలు నుంచి క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ వచ్చి ఆధారాలు స్వీకరించినట్లు మద్దిపాడు ఎస్ఐ వెంకట సైదులు తెలిపారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-మద్దిపాడు : విద్యార్థులు చదువులో నైపుణ్యం పెంచుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని రోటరీ క్లబ్ ప్రతినిధి డాక్టర్ సోమవరపు రాంప్రసాద్ తెలిపారు శుక్రవారం మద్దిపాడు నాగార్జున హై స్కూల్ లో రోటరీ క్లబ్ , ఒంగోలు వారి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఇంట్రాక్టు వ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమవరపు రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో విద్యాబుద్ధులు నేర్చుకొని మెలకువలు పాటిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. పాఠశాలల్లో చదువుతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రావి అంకమ్మ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రావిపాటి శ్రీనివాసరావు కొల్లూరి శ్రీనివాస్ చౌదరి, ఆర్ల శ్రీరామ్ నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్విస్‌లో అంతరిక్ష వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: సతీశ్ దావన్ స్పేస్ రిసెర్చ్ సెంటర్ షార్, ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ ఇస్రో, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9 తేదీల్లో అంతరిక్ష వారోత్సవం (స్పేస్ వీక్) వేడుకలను నిర్వహించనున్నారు.అందుకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆవిష్కరించారు. భూమిపైన జరిగే అతిపెద్ద అంతరిక్ష వేడుక వరల్డ్ స్పేస్ వీక్. 1957 అక్టోబర్ 4న ప్రపంచంలోని మొట్టమొదటి మానవ నిర్మిత ఉపగ్రహం స్పుత్నిక్ ప్రయోగం, 1967 అక్టోబర్ 10న బాహ్య అంతరిక్షం శాంతియుత ఉపయోగాలపై యుఎన్ ఒప్పందంపై సంతకం చేయడం అంతరిక్ష చరిత్రలోనే మైలురాళ్ళు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10 వరకు స్పేస్ వీక్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఒంగోలులో 7,8,9 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించనున్నారు.

మూడు రోజుల పాటు విద్యార్థులకు పోటీలు

స్పేస్ వీక్ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. 7వ తేదీన స్పేస్ వాక్ తో వేడుకలు ప్రారంభమవుతాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఇస్రో రిటైర్డ్ సైంటిస్ట్, క్విస్ కళాశాల డీఏస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, వరల్డ్ స్పేస్ వీక్ – 2025 ఒంగోల్ సబ్ కమిటీ ఛైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రెటరీ ఆదిత్య, ఇస్రో అధికారులు రామాంజనేయులు, అప్పారావు, శివ నాగిరెడ్డి, క్విస్ కళాశాల సీఏస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్, డీన్ లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలులో ప్రసిద్ధి గాంచిన బగలాముఖి అమ్మవారి దేవస్థానంలో 11 రోజుల పాటు జరిగిన శరన్నవరాత్రుల దసరా మహోత్సవాలు విజయదశమితో వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి చల్లా గుణరంజన్ కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కవి రంగశెట్టి రమేష్ తెనాలి రచించిన,బాలగాయకుడు ఆలా పృధ్వి మనోజ్ ఆలపించిన బగలాముఖి భజే పాటను న్యాయమూర్తి చేతుల మీదుగా విడుదల చేశారు.చల్లా బాలాత్రిపుర సుందరి ఆధ్వర్యంలో 45 మంది చిన్నారుల కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.విజయదశమి రోజు భక్తులు నూతన వాహనాలకు తొలి పూజలు చేయించుకున్నారు. క్యూలైన్లు, ప్రసాదం,నీరు, శానిటేషన్ సదుపాయాలను ఆలయ ఈవో జి.నరసింహమూర్తి పర్యవేక్షించారు.మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశిష్ట అతిథులకు ఆలయ మర్యాదలతో వేదాశీర్వచనం, శాలువాలు,జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందోలు యువ నాయకులు నిజాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పారువేట ఉత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విజయ దశమి పర్వదినం సందర్భంగా చీరాల మండలం నూనె రంగనాయకులు అండ్ పానకాలు హై స్కూల్ మైదానంలో పారువేట ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని దేవీ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.గోశాలలో గోమాతలకు ప్రత్యేక పూజలు చేసి ఆహారం తినిపించారు.నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలలో ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వచ్చి పారువేట ఉత్సవం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పారువేట కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం విజయదశమి రోజున అన్ని ఆలయాలలోని స్వామివార్లకు పారువేట ఉత్సవం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివ రావు,ఏ ఎం సీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్ రావు,కౌన్సిలర్లు,ప్రజలు,కూటమి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

- హోమియో మందుల పంపిణీ : మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో అమ్మవారిని ఎమ్మెల్యే కొండయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సాయిబాబా దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి హోమియో మందుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సిద్ధి వెంకట బుచ్చేశ్వర రావు,లలిత మోహన్,నాసిక శివాజీ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలి

- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన వైద్య పరీక్షలు చేయించుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి

- తాగునీటి సమస్య లేకుండా చూడండి
- విద్యుత్ సరఫరాలో రైతులకు అంతరాయం కలగకూడదు
- ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి
- సమస్యలపై చర్చించిన నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మి, ఎంపిపి లు, జడ్పిటిసి లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుచున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు గృహాల మంజూరు, జల జీవన్ మిషన్ కార్యక్రమం అమలు మరియు అమృత్ 1, 2 పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీటి పథకాలు అమలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, పీఎం సూర్య ఘర్ పథకం అమలు తదితర లక్ష్యాల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించడంతో పాటు గత సమావేశంలో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 42 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వివిధ పథకాల కింద చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి, చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరయ్యే పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసే అంశం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఈ దిశ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఏఏ సమస్యలను, అంశాలను ప్రస్తావించారో, ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను, సమస్యలను సమగ్రంగా పరిశీలన చేసి వచ్చే సమావేశం నాటికి పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో అమలు జరుగుచున్న కార్యక్రమాలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళుతూ అవసరమైతే వారిని కూడా భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, వివిధ కారణాల వలన కొందరి పెన్షన్ తీసివేయడం జరిగిందని, వాటిపై సమగ్ర విచారణ చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. నగరంలోని పోతురాజు కాలువ, నల్ల కాలువల్లో పుడిక తీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కోరారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ పొజిషన్ సర్టిఫికెట్స్ రాకపోవడంతో చాలా మంది పేద వర్గాల ప్రజలు గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని, పొజిషన్ సర్టిఫికెట్స్ లేనివారికి పొజిషన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గంలో ప్రతిపాదించిన త్రాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్ లైన్ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెరువుల్లో, కేనాల్స్‌లో జంగిల్ క్లియరెన్స్ తాత్కాలికంగా కాకుండా పూర్తీ స్థాయిలో క్లియరెన్స్ చేయాలని అధికారుల దృష్టి తీసుకువచ్చారు. సదరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు వ్యయప్రయాసలకు గురై ఒంగోలు జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తున్నదని, డివిజన్ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లయితే బాగుంటుందన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నుండి నంద్యాలకు వెళ్ళే దారిలో గిద్దలూరు నుండి సుమారు రెండు, మూడు కిలో మీటర్ల మేర రోడ్డు దెబ్బతిన్నదని, ఈ రోడ్డు మరమ్మతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అర్హతలేని చాలా మందికి డిజేబుల్ సర్టిఫికెట్స్ జారీ చేయడం వలన వారు పెన్షన్ పొందుతున్నారని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి డిజేబుల్ సర్టిఫికెట్స్ ను జారి చేసిన సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి పెన్షన్ నిలుపుదల చేయాలని కోరారు. అలాగే అర్హత కలిగిన వారికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా పనుల్లో భాగంగా పైపు లైన్లు వేయుటకు రోడ్లను త్రవ్వడం జరిగిందని, ప్రస్తుతం త్రాగునీటి సరఫరా జరగడం లేదని, తవ్విన రోడ్లకు మరమత్తు చేపట్టలేదని తెలిపారు. దూపాడు వద్ద తాగునీటి పైపు లైన్ పగిలి పోవడంతో తాగునీటి సరఫరాకు ఇబ్బంది జరుగుచున్నదని దీనిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిపి లు, జడ్పీటీసీలు పలు సమస్యలను కమిటీ సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సి.ఈ. ఓ చిరంజీవి, అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.